మంత్రి కొండా సురేఖకు పీసీసీ చీఫ్ మహేష్ గౌడ్




PCW
తెలుగు దినపత్రిక
PCW News Broadcasting PVT Ltd

ఛత్తీస్‌ఘడ్, సుక్మా జిల్లాలో బద్రతా బలగాల పై మావోయిస్టుల మెరుపు దాడి..




Published from Hyderabad, circulated to:Hyderabad, Nalgonda, Khammam, Rangareddy, Sangareddy, Warangal, Mbnr, Kurnool, Kadapa, Amaravathi,Krishna

హైదరాబాద్ సంపుటి : 01 సంచిక - 310 ఎడిటర్: నయీంపాషా పేజీలు - 05 రూ - 03/- సోమవారం 04 నవంబర్ 2024



## 6న యాదగిరిగుట్టకు సీఎం రేవంత్ రెడ్డి

**యాదగిరిగుట్ట:నవంబర్ 3 (పిసిడబ్ల్యూ న్యూస్):** ఈ నెల 6న యాదగిరిగుట్టకు సీఎం రేవంత్ రెడ్డి రానున్నట్లు సమాచారం. సీఎం 6వ తేదీన యాదాద్రి శ్రీలక్ష్మీ నరసింహ స్వామి వారిని దర్శించుకుని అభివృద్ధి పనులను పరిశీలించేందుకు వస్తున్నట్లు తెలిసింది. ఈ సందర్భంగా ఆదివారం ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య హెలిప్యాడ్, ఆలయ పరిసరాలను పరిశీలించారు. అధికారులకు పలు సూచనలు చేశారు. ఏర్పాట్లలో ఎలాంటి లోటుపాట్లు ఉండొద్దని అధికారులను ఆదేశించారు.

### వయనాడ్ ప్రజలకు పోరాడే

# ధైర్యం ఎక్కువ: ప్రియాంక గాంధీ

**వయనాడ్,నవంబర్ 3 (పిసిడబ్ల్యూ న్యూస్):** వయనాడ్ ప్రజలకు పోరాడే ధైర్యం ఎక్కువ అని ప్రశంసలు కురిపించారు కాంగ్రెస్ నాయకురాలు ప్రియాంక గాంధీ. ఇదే సమయంలో బీజేపీ సర్కార్‌పై తీవ్ర విమర్శలు గుప్పించారు. మోదీ ప్రభుత్వం ప్రజాక్షేమం కోసం కాకుండా వ్యాపారవేత్తల ప్రయోజనాల కోసమే పనిచేస్తోందంటూ కామెంట్స్ చేశారు. వయనాడ్ ఉప ఎన్నికల సందర్భంగా ప్రియాంక గాంధీ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. వయనాడ్‌లో ఆదివారం ఎన్నికల ప్రచారంలో ప్రియాంక మాట్లాడుతూ.. 'వయనాడ్ ప్రజలకు పోరాడే ధైర్యం ఎక్కువ. వయనాడ్ ప్రజలు అణచివేతదారులకు వ్యతిరేకంగా పోరాడుతున్నారు. ఏ మతానికి చెందిన వారైనా అందరూ కలిసి జీవించే భూమి వయనాడ్. పఙాస్సి రాజా, తలక్కల్ చంతు, ఎడచెన కుంకన్ వంటి నాయకుల స్ఫూర్తి కలిగిన బలమైన చరిత్ర మీకు ఉంది. మీరు ఎల్లప్పుడూ సరైన దాని కోసం పోరాడారు. అణచివేతకు వ్యతిరేకంగా గళమెత్తారు. ఇదే సమయంలో కేంద్రంలోని బీజేపీ సర్కార్‌పై ప్రియాంక సంచలన ఆరోపణలు చేశారు. ఈ సందర్భంగా ప్రియాంక.. తన వ్యాపార మిత్రుల కోసమే మోదీ ప్రభుత్వం పనిచేస్తుంది. దేశంలో



నిరుద్యోగుల గురించి మోదీ సర్కార్ ఏనాడు ఆలోచించదు. మెరుగైన ఆరోగ్యం, విద్య కోసం కార్యక్రమాలు చేపట్టడం లేదు. ప్రజలకు మంచి చేయాలనే ఆలోచనే బీజేపీకి ఉండదు. ఏం చేసైనా అధికారంలో ఉండాలన్నదే వారి లక్ష్యం. ప్రజలను విడగొట్టడం, విద్వేషాన్ని వ్యాప్తి చేయడం, ప్రజాస్వామిక సంస్థలను నీరుగార్చడం ద్వారా అధికారంలో కొనసాగడమే మోదీ సర్కార్ లక్ష్యంగా పెట్టుకుందని ఆరోపించారు. అలాగే, రాహుల్ గాంధీని విమర్శించడమే బీజేపీ పనిగా పెట్టుకోవడంతో ఆయన ఎన్నో సమస్యలు ఎదుర్కొన్నారని చెప్పుకొచ్చారు. కానీ, వయనాడ్ ప్రజలకు రాహుల్‌కు ఎప్పుడూ అండగానే ఉన్నారని ప్రశంసించారు. ఇదిలా ఉండగా.. వయనాడ్‌లో నవంబర్ 13వ తేదీన పార్లమెంట్ స్థానానికి ఉప ఎన్నిక జరుగనుంది. కాంగ్రెస్ తరఫున ప్రియాంక గాంధీ బరిలో ఉండగా.. బీజేపీ తరఫున నవ్య హరిదాస్ పోటీలో ఉన్నారు. ఇక, కాంగ్రెస్ అభ్యర్థిగా ప్రియాంక గాంధీ తొలిసారిగా ఎన్నికల బరిలోకి దిగుతున్న విషయం తెలిసిందే.

## టీబీ నివారణ విషయంలో అద్భుతమైన పురోగతి సాధించాం : ప్రధాని మోడీ



**హైదరాబాద్:నవంబర్ 3 (పిసిడబ్ల్యూ న్యూస్):** టీబీ (క్షయ) నివారణ విషయంలో అద్భుతమైన పురోగతి సాధించామని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ తెలిపారు. టీబీ రహిత భారతదేశాన్ని ఆవిష్కరించేందుకు నిరంతరం కృషి చేస్తూనే ఉంటామని ఆయన వెల్లడించారు. అంకితభావం, వినూత్న రీతిలో ప్రయత్నాల ఫలితంగానే దేశంలో టీబీ తగ్గుదలకు కారణమని అన్నారు. ఇకపై కూడా 'ఉమ్మడి స్ఫూర్తి'తో టీబీ రహిత భారత్ కోసం పోరాడతామని అన్నారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా మోడీ స్పందించారు. టీబీ నివారణలో భారత్ సాధించిన అద్భుతమైన పురోగతిని ప్రపంచ ఆరోగ్య సంస్థ గుర్తించిందంటూ కేంద్ర ఆరోగ్య శాఖ మంత్రి జేపీ నడ్డా ఎక్స్ వేదికగా పెట్టిన పోస్టుపై ప్రధాని మోడీ ఈ మేరకు స్పందించారు. కాగా దేశంలో 2015 నుంచి 2023 మధ్య కాలంలో టీబీ వ్యాప్తి రేటు 17.7 శాతం మేర తగ్గిందని జేపీ నడ్డా పేర్కొన్నారు. ప్రపంచవ్యాప్తంగా టీబీ తగ్గుదల రేటు 8.3 శాతం ఉండగా భారత్లో రెట్టింపు ఫలితం ఉందన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నాయకత్వంలో తమ ప్రభుత్వం 'ని-క్షయ్ పోషణ్ యోజన' వంటి కీలకమైన కార్యక్రమాలను చేపడుతోందని, తద్వారా జాతీయ టీబీ నిర్మూలన కార్యక్రమాన్ని విస్తరించిందని నడ్డా ప్రస్తావించారు. ఇక మల్టీ-డ్రగ్ రెసిస్టెంట్ ట్యూబర్క్యులోసిస్ చికిత్స కోసం కొత్తగా 'బీపీఏఎల్ఎం డ్రగ్ కోర్స్' ని ప్రవేశపెట్టామని పేర్కొన్నారు. క్షయవ్యాధిపై జరుగుతున్న పోరాటంలో నిబద్ధతతో కీలక పాత్ర పోషిస్తున్న ఆరోగ్య మంత్రిత్వ శాఖ ఆరోగ్య కార్యకర్తల అవిశ్రాంత ప్రయత్నాలను తాను గుర్తిస్తున్నట్టు నడ్డా చెప్పారు.

## ఢిల్లీ నేస్తం.. అవినీతి హస్తం:కెటిఆర్




**హైదరాబాద్:నవంబర్ 3 (పిసిడబ్ల్యూ న్యూస్):** సీతారామ ప్రాజెక్టు డిస్ట్రిబ్యూటరీ పనుల్లో నిబంధనలు ఉల్లంఘించడంపై బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ మండిపడ్డారు. అంచనాలను పెంచారని హాహాకారాలు చేసినోళ్లు, అవినీతి జరిగిందని బురదజల్లిన వాళ్లు.. కాళేశ్వరం మీద కక్షగట్టి రైతుల పొట్టగొట్టినవాళు ..పాలమూరు - రంగారెడ్డి ఎత్తిపోతల మీద పగబట్టి మళ్లీ వలసలకు పచ్చజెండా ఊపారంటూ ఎక్స్ వేదికగా ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణ ప్రాజెక్టుల మీద విషం కక్కి రాష్ట్రాన్ని ఆగం పట్టించినవాళ్లు.. ప్రజాపాలన అని పొద్దుకు పదిమార్లు ప్రగల్భాలు పలికెటోళ్లు సీతారామ ఎత్తిపోతల పథకంలో అనుమతులు లేకుండానే రూ.1074 కోట్ల పనులకు టెండర్లు ఎలా పిలిచారని నిలదీశారు. సుద్దపూస ముచ్చట్లు చెప్పే మీరు ప్రాజెక్టు డిస్ట్రిబ్యూటరీల పనుల్లో నిబంధలు ఎలా తుంగలో తొక్కారని ప్రశ్నించారు. ఒక మీటింగ్‌లో త్వరగా టెండర్లు పిలవాలి అని ఆదేశిస్తారని.. మరో మీటింగ్‌లో ఇదేంటి అంటూ నంగనాచి మాటలు మాట్లాడుతారని ధ్వజమెత్తారు. ప్రాజెక్టు పూర్తి అయ్యి కోటి ఎకరాలకు జీవం పోస్తున్న కాళేశ్వరంపై కమిషన్‌లు వేసి విచారణ చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వంపై ఇప్పుడు ఏ కమిషన్ వెయ్యాలని నిలదీశారు. ఢిల్లీ నేస్తం.. అవినీతి హస్తం అంటూ ట్వీట్ చేశారు.

## నవంబర్ 6 నుంచి సమగ్ర కుటుంబ సర్వే




**హైదరాబాద్:నవంబర్ 3 (పిసిడబ్ల్యూ న్యూస్):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఈ నెల 6 నుంచి మూడు వారాల పాటు సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే నిర్వహించనున్నది. దీనికోసం 150 కుటుంబాలకు ఓ ఎన్యూమరేటర్ ఉంటాడు. ప్రస్తుతం ఇండ్లకు నంబర్లు వేసే పనిలో అధికారులు, సిబ్బంది బిజీగా ఉన్నారు. సమగ్ర సర్వే ద్వారా రాష్ట్ర సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ ముఖచిత్రం స్పష్టం కానున్నది. కులం విషయంలో తప్పుడు సమాచారం ఇస్తే క్రిమినల్ చర్యలు తీసుకుంటారు. కుటుంబ సర్వేలో కులంతో పాటు ఆదాయం, ఆస్తులు వంటి వ్యక్తిగత వివరాలు కూడా చెప్పాల్సి ఉంటుంది. 75 ప్రశ్నలతో ఫార్మాట్ రూపొందించారు. ఇంతేకాక ఇప్పటి వరకు ప్రభుత్వం నుంచి ఏయే పథకాల ద్వారా లబ్ధిపొందారనే ప్రశ్నలకు కూడా జవాబివ్వాల్సి ఉంటుంది. ప్రతి వ్యక్తి జాతకం చిట్టా ఈ సమగ్ర సర్వేతో ప్రభుత్వానికి అర్థమైపోతుంది.

### గుజరాత్ గులాములు మీరు: మంత్రి పొన్నం



**హైదరాబాద్:నవంబర్ 3 (పిసిడబ్ల్యూ న్యూస్):** కాంగ్రెస్ ఎన్నికల హామీల అమలులో విఫలమైందని విమర్శలు చేసిన కేంద్ర మంత్రి బండి సంజయ్ చేసిన విమర్శలను బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ట్విట్టర్ వేదికగా తిప్పికొట్టారు. ఢిల్లీ చెప్పులు మోసే గుజరాత్ గులాములు..హామీలు ఎగ్గొట్టటంలో, అప్పులు తేవడంలో మీరు ప్రపంచ రికార్డు సాధించారని బిజెపి పాలనపై పొన్నం ప్రభాకర్ ఫైర్ అయ్యారు. రైతులకు ప్రతి నెల పింఛన్, పేదలకు ఉచిత

వివరాలు 2లో

## వెర్రి వేషాలపై ఐపీఎస్ ఆఫీసర్ సజ్జనార్ సీరియస్.. పోస్ట్ వైరల్

**హైదరాబాద్:నవంబర్ 3 (పిసిడబ్ల్యూ న్యూస్):** దీపావళి సందర్భంగా.. హైటెక్‌సిటీ ప్రాంతంలో కొందరు యువకులు ఇష్టారీతిన బాణసంచా కాలుస్తూ బైక్‌లపై విన్యాసాలు చేశారు. దానికి సంబంధించిన వీడియోలు వైరల్‌గా మారాయి. దీనిపై ఐపీఎస్ అధికారి, టీజీఆర్టీసీ ఎండీ వీసీ సజ్జనార్ ఆగ్రహం వ్యక్తం చేశారు. పండగపూట ఇదేం వికృతానందమని ఎక్స్‌లో ఆయన పోస్ట్ చేశారు. "దీపావళి పండగ పూట ఇదేం వికృతానందం.. ఎటు వెళ్తోందీ సమాజం. ఉల్లాసం, ఉత్సాహాలతో పాటు ఆధ్యాత్మిక ప్రాధాన్యత ఉన్న పర్వదినం దీపావళి. పండగ నాడు ఇలాంటి వెర్రి వేషాలు వేస్తూ.. అపహాస్యం చేసేలా ప్రవర్తించడం ఎంత వరకు సమంజసం!?" అని సజ్జనార్ ప్రశ్నించారు. ఆయన పోస్ట్‌పై పలువురు నెటిజన్లు స్పందించారు. కొంతమంది యువకులు



తాత్కాలిక ఆనందం కోసం తమ జీవితాలను రిస్క్‌లో పెట్టుకుంటున్నారన్నారు. ఈ చేష్టలతో మిగతా ప్రజలు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారని పేర్కొన్నారు. వారిపై పోలీసులు కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు.

## గుడ్ న్యూస్ ఇందిరమ్మ లబ్ధిదారుల లిస్ట్




- అధికారులతో కూడిన ఇందిరమ్మ కమిటీల లిస్టే ఫైనల్
- రాజకీయ జోక్యం లేకుండా పేదలకే ఫస్ట్ ప్రియారిటీ
- నాలుగు విడతల్లో రూ.5 లక్షలు బ్యాంకు ఖాతాల్లో వేస్తం
- సీఎంగా మరో నాలుగేండ్లు రేవంత్ రెడ్డి ఉంటరు
- ఆ తరువాత ఐదేండ్లు ఎవరనేది ఏఐసీసీ నిర్ణయిస్తది

# గుజరాత్ గులాములు మీరు:మంత్రి పొన్నం

(మొదటి పేజీ తరువాయి)

విద్యుత్, సామాన్యుల ఎకౌంట్లో 15 లక్షల రూపాయలు, రెండు కోట్ల ఉద్యోగాలు, విభజన హామీలు ఇలా చెప్పుకుంటూ పోతే మీరు ఎగ్గొట్టిన హామీలు చిన్నో పిల్లాడిని అడిగినా చెప్తారని ఎద్దేవా చేశారు. ఇక అప్పుల విషయానికొస్తే.. మీరు తెచ్చిన 150 లక్షల కోట్ల అప్పులు దేశానికి గుదిబండగా మారాయని, ఏటా మీ అప్పులకు వడ్డీలు కట్టేందుకే 11 లక్షల కోట్ల రూపాయలు ఖర్చు అవుతున్నాయని విమర్శించారు. పదేండ్ల మీ పాలనలో విద్వేశ ప్రచారం, విధ్వంస చర్యలు తప్ప దేశానికి మీరు చేసింది శూన్యమని, కాని కోతలు, వాతలతో సామాన్యుల నడ్డి విరచడంలో మీరు నిష్ణాతులని పొన్నం మండిపడ్డారు. ఆడబిడ్డల ప్రసూతి ప్రయోజనాల్లో కోత, విద్యార్థుల స్కాలర్షిప్ లలో కోత, వయోవృద్ధుల రైలు ప్రయాణ రాయితీలకు కోత, రేషన్ కార్డుల్లో కోత, ఎరువుల సబ్సిడీలో కోత, గ్యాస్ సబ్సిడీలో కోత, ఉపాధి హామీ నిధుల్లో కోత, ఫసల్ బీమా లో కోత, సెస్ ల పేరుతో సామాన్యుల జేబులకు చిల్లులు, పెట్రోల్ డీజిల్ ధరల వాతలు మీ పాలన వైఫల్యానికి నిదర్శ నాలని ఏకరవు పెట్టారు. అటువంటి మీరు 10 నెలల ప్రజా ప్రభుత్వంపై మాట్లాడడం దయ్యాలు వేదాలు వల్లించినట్లుందని, చేతనైతే తెలంగాణ హక్కులను కాపాడండని, కేంద్రం నుంచి రావాల్సిన నిధులను రప్పించండని హితవు పలికారు. అంతేకాని అవాకులు చవాకులు పేలితే తెలంగాణ సమాజం మిమ్మల్ని క్షమించదు గాక క్షమించదని మంత్రి పొన్నం ప్రభాకర్ హెచ్చరించారు.

# రైతులకు సంచులిచ్చే తెలివి లేదా?.. కాంగ్రెస్‌పై హరీష్ రావు ఫైర్



**సిద్దిపేట:నవంబర్ 3 (పిసిడబ్ల్యూ న్యూస్):** రైతులను కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేసిందన్నారు మాజీ మంత్రి హరీష్ రావు. ఇదే సమయంలో సీఎం రేవంత్ రైతులను నట్టేట ముంచారు. రాష్ట్రంలో రైతుల వడ్లు కొనే దిక్కు లేదని ఆవేదన వ్యక్తం చేశారు.అలాగే, రైతులకు బోనస్ ఇవ్వరు.. రైతుబంధు ఇవ్వరు అని ఘాటు విమర్శలు చేశారు.మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్ రావు సిద్దిపేటలో మీడియాతో మాట్లాడుతూ.. కాంగ్రెస? నేతలకు పని తక్కువ.. కోతలు ఎక్కువ. రైతులకు సంచులు పంపే తెలివి లేదా?. హైదరాబాద్‌లో కూర్చోవడం కాదు. రైతులను కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేసింది. సీఎం రేవంత్ ఒక్కసారైనా ధాన్యం కొనుగోళ్లపై రివ్యూ చేశారా?. రైతులను నట్టేట ముంచిన వ్యక్తి రేవంత్ రెడ్డి. రాష్ట్రంలో రైతులకు రైతుబంధు లేదు.. వడ్లకు బోనస్ లేదు. తెలంగాణలో వడ్లు కొనే దిక్కు లేదు. ముఖ్యమంత్రి క్షేత్రస్థాయి పరిస్థితులు తెలుసుకోవాలి. 30 శాతం వడ్లు దళారులు కొన్నారు. ఎలక్షన్ కన్నా ముందు రైతు ఓట్లు అన్ని నాకే కావాలన్నారు. నెల రోజులైనా సంచులు ఇవ్వలేదు. చాలా జిల్లాలో రైతులు ధర్నాలు చేస్తున్నారు.రుణ మాఫీకి 31 రకాల కోతలు పెట్టిన వ్యక్తి రేవంత్. లక్షా 50వేల కోట్లతో మూసీ సుందరీకరణ చేస్తారు కానీ.. రైతులకు బోనస్ ఇవ్వరు. అకాల వర్షాల కారణంగా చాలా చోట్ల వడ్లు తడిసిపోయాయి. తడిచిన వడ్లు మీరు కొనరు. కలెకర్లు అక్కడికి రారు.. మీ మంత్రులు అటువైపు కూడా చూడరు. దీనిపై ముఖ్యమంత్రి వెంటనే రివ్యూ చేయాలి. రైస్ మిల్లరతో చర్చలు చేయాలి. రైతులకు ఇబ్బంది రాకుండా చూడాలని డిమాండ్ చేశారు.

# మంత్రి కొండా సురేఖకు పీసీసీ చీఫ్ మహేష్ గౌడ్ లేఖ




**హైదరాబాద్:నవంబర్ 3 (పిసిడబ్ల్యూ న్యూస్):** దేవాలయ కమిటీల్లో సోషల్ మీడియా కో-ఆర్డినేటర్లను నియమించాలని మంత్రి కొండా సురేఖకు పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ లేఖ రాశారు.ట్రస్ట్ బోర్డులలోనూ అవకాశం ఇవ్వాలని కోరారు. దీని వలన ప్రభుత్వం చేపట్టిన ఆలయ కార్యక్రమాలు, అభివృద్ధి వంటివన్నీ ప్రజలకు సులువుగా చేరతాయని పేర్కొన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా టెంపుల్లలో ఈ నిర్ణయం తీసుకుంటే ప్రభుత్వం చేస్తున్న పనులన్నీ ప్రజలకు స్పష్టంగా అర్ధమవుతాయని వివరించారు. వెంటనే పరిశీలించి సోషల్ మీడియా కో-ఆర్డినేటర్ల నియామకానికి చొరవ చూపాలని ఆయన లేఖలో కోరారు.

# గుడ్ న్యూస్ ఇందిరమ్మ లబ్ధిదారుల లిస్ట్

- అధికారులతో కూడిన ఇందిరమ్మ కమిటీల లిస్టే ఫైనల్
- రాజకీయ జోక్యం లేకుండా పేదలకే ఫస్ట్ ప్రయారిటీ
- నాలుగు విడతల్లో రూ.5 లక్షలు బ్యాంకు ఖాతాల్లో వేస్తం
- సీఎంగా మరో నాలుగేండ్లు రేవంత్ రెడ్డి ఉంటరు
- ఆ తరువాత ఐదేండ్లు ఎవరనేది ఏఐసీసీ నిర్ణయిస్తది




**హైదరాబాద్:నవంబర్ 3 (పిసిడబ్ల్యూ న్యూస్):** ఈ నెల 20వ తేదీ వరకు మొదటి విడత ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల జాబితాను రెడీ చేస్తామని గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. 6వ తేదీ నుంచి గ్రామ సభలు నిర్వహించి లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియను మొదలుపెడతామని చెప్పారు. అధికారులతో కూడిన ఇందిరమ్మ కమిటీలు లబ్ధిదారుల జాబితాను ఫైనల్ చేస్తాయన్నారు. ఇంటి నిర్మాణానికి నాలుగు విడతల్లో రూ.5 లక్షల నిధులు మంజూరు చేస్తామని పేర్కొన్నారు. ఆర్థికంగా ఎన్ని ఇబ్బందులు ఉన్నా.?తల తాకట్టు పెట్టి అయినా ఇందిరమ్మ ఇండ్లకు ఫండ్స్ మంజూరు చేస్తామని చెప్పారు. ఇందిరమ్మ ఇండ్లకు రేషన్ కార్డు తప్పనిసరి కాదని?త్వరలో రానున్న స్మార్ట్ కార్డులను ప్రామాణికంగా తీసుకుంటామన్నారు. రాష్ట్రంలో ఇంకో 4 సంవత్సరాలు సీఎంగా రేవంత్ రెడ్డినే ఉంటారని మంత్రి స్పష్టం చేశారు.సెక్రటేరియెట్లో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మీడియాతో చిట్చాట్ చేశారు. ఇందిరమ్మ ఇండ్లపై రాష్ట్ర ప్రభుత్వ ప్రణాళికను వివరించారు. గత ప్రభుత్వం మూసివేసిన హౌసింగ్ శాఖను పునరుద్ధరించినట్టు మంత్రి తెలిపారు. మొదటి విడతలో ఇండ్ల స్థలాలు ఉన్న పేదలకు ప్రాధాన్యం ఇస్తామని, ఆ తరువాత స్థలాలు లేని పేదల కోసం ప్రభుత్వ స్థలాలను కేటాయించడం, అవసరమైతే ప్రభుత్వమే కొన్నిచోట్ల స్థలాలను కొనుగోలు చేసి వారి ఇంటి నిర్మాణానికి ఆర్థిక సాయం కూడా అందిస్తుందని తెలిపారు. కేంద్ర ప్రభుత్వ నిబంధనల ప్రకారం 75 నుంచి 80 గజాల స్థలాన్ని సమకూర్చి ఇండ్లు నిర్మించి ఇస్తామని మంత్రి పేర్కొన్నారు.**నాలుగేండ్లలో 20 లక్షల ఇండ్లు...** ఇండ్ల నిర్మాణంపై కేంద్రం నుంచి పూర్తిస్థాయిలో సహకారం అందుతుందనే సంకేతాలు ఉన్నాయని మంత్రి పొంగులేటి తెలిపారు. కేంద్ర ప్రభుత్వం 3 కోట్ల ఇండ్ల నిర్మాణం లక్ష్యంగా పెట్టుకుందన్నారు. రాష్ట్రంలో రాబోయే నాలుగేండ్లలో తాము 20 లక్షల ఇండ్ల నిర్మాణం టార్గెట్గా పెట్టుకున్నట్టు మంత్రి చెప్పారు. కేంద్రం నుంచి ఎక్కువ నిధులు ఆశిస్తున్నామని, లేకపోతే తామే ఇండ్లు కట్టిస్తామన్నారు. తొలి విడతలో సుమారు రూ.28 వేల కోట్ల వరకు ఖర్చు అవుతాయన్నారు. ఈ బడ్జెట్లో సుమారు 7,740 కోట్లు ఇందిరమ్మ ఇండ్లకు కేటాయించామన్నారు. కేంద్రం ఇచ్చే నిధులను తీసుకొని మిగిలిన మొత్తాన్ని రాష్ట్రం భరిస్తుందన్నారు. అవసరాల మేర లోన్లు కూడా తీసుకుంటామని పేర్కొన్నారు. గత ప్రభుత్వంలో నిలిచిపోయిన దాదాపు 600u800 గృహజ్యోతి ఇండ్ల నిర్మాణానికి కూడా ప్రభుత్వం సహకరిస్తుందని తెలిపారు. ఇంటి నిర్మాణానికి ప్రారంభంలో (ఫౌండేషన్) రూ.లక్ష బేస్మెంట్, ఫిల్లర్స్ లెవల్లో రూ.1.25 లక్షలు, స్లాబ్ లెవల్లో రూ.1.75 లక్షలు, ఇతర నిర్మాణాలు పూర్తవుతుంటే రూ.లక్ష ఇస్తామన్నారు. లబ్ధిదారుల ఖాతాలోనే నేరుగా నిధులు జమ చేస్తామని మంత్రి తెలిపారు.**ప్రతిపక్షం అన్నాక ఏదో ఒకటి మాట్లాడాలిగా?...** ప్రతిపక్షం అన్నాక ఏదో ఒకటి మాట్లాడాలి.లేపోతే అది ప్రతిపక్షం ఎలా అవుతుంది? అంటూ బీజేపీ నేత ఏలేటి మహేశ్వర్‌రెడ్డి వ్యాఖ్యలకు మంత్రి పొంగులేటి సెటైరికల్‌గా కౌంటర్ ఇచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి ఇంకా నాలుగేండ్ల ఒక నెల పీరియడ్ ఉందని, అప్పటి వరకు సీఎంగా రేవంత్ రెడ్డినే కొనసాగుతారన్నారు. కాంగ్రెస్ రెండోసారి అధికారంలోకి వచ్చాక సీఎం ఎవరనేది అధిష్టానం నిర్ణయిస్తుందని చెప్పారు.నేను పేల్చిన బాంబు ఇంకా తుస్సు కాలేదు. కొన్ని రోజుల్లోనే ఆ బాంబు ఏంటో మీరే చూస్తారు.అని మంత్రి పేర్కొన్నారు. ఇందిరమ్మ ఇండ్లకు కేంద్రం నుంచి నిధులు వస్తే ప్రారంభానికి కేంద్ర మంత్రులను పిలుస్తామన్నారు. రాష్ట్రం నుంచి ఉన్న ఇద్దరు కేంద్ర మంత్రులతో పాటు, కేంద్ర గృహ నిర్మాణ శాఖ మంత్రిని కూడా ఆహ్వానిస్తామని డెవలప్మెంట్ విషయంలో రాజకీయాలు చూడమని మంత్రి తెలిపారు. పేద ప్రజలకు అన్యాయం జరగొద్దని కేంద్రం ఎన్ని కండిషన్లు పెట్టినా ఒప్పుకుంటున్నామన్నారు. ఇందిరమ్మ ఇండ్లపై కేంద్రం లోగో పెట్టుకోవడానికి కూడా ఒప్పుకున్నామన్నారు. డిసెంబర్ నెలాఖరు లేదా జనవరి మొదటి వారంలోగా సర్పంచ్ ఎన్నికలు పూర్తవుతాయని అన్నీ అనుకున్నట్టు జరిగితే సంక్రాంతి వరకు కొత్త సర్పంచ్లు కొలువుదీరుతారని తెలిపారు. ఈ నెలలో జరిగే గ్రామ సభల్లో సర్పంచ్‌లు ఉండరని ఆ తరువాత జరిగే సభల్లో ఉంటారని మంత్రి వెల్లడించారు.**ప్రత్యేక యాప్తో అన్ని వివరాలు చెక్ చేస్తం...** లబ్ధిదారుల ఎంపిక కోసం ప్రత్యేక యాప్తో అన్ని వివరాలు చెక్ చేస్తామని మంత్రి తెలిపారు. ఆధార్‌తో సహా అన్ని డిటేయిల్స్ యాప్లో పొందుపరుస్తామన్నారు. ఇండ్ల నిర్మాణంపై 4 రాష్ట్రాలలో స్టడీ చేసినట్టు చెప్పారు. ఇంటి నిర్మాణంలో ఎటువంటి డిజైన్లు ఉండవని,లబ్ధిదారుల ఇష్టం మేరకు ఇండ్లు నిర్మించుకోవచ్చన్నారు. అయితే కనీసం 400 చదరపు అడుగులు (స్క్వేర్ ఫీట్స్) తగ్గకుండా నిర్మించుకోవాలని సూచించారు. మొదటి విడతలో నియోజకవర్గానికి 3,500 ఇందిరమ్మ ఇండ్లను కేటాయించనున్నట్టు తెలిపారు. వాటి నిర్మాణానికి ఇసుకను ఫ్రీగా ఇచ్చే అవకాశాలను పరిశీలిస్తామన్నారు. స్టీల్, సిమెంట్ సైతం తక్కువ మొత్తానికి అందించేందుకు ఆయా కంపెనీలతో మాట్లాడుతామన్నారు. ప్రతి మండలంలో కనీసం ఒకరు లేదా ఇద్దరు ఏఈలు ఉండేలా చర్యలు తీసుకుంటామన్నారు. 16 శాఖలకు చెందిన వారిని సమీకరించి ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ బాధ్యతలు అప్పగిస్తామన్నారు. ఒకే గొడుగు కింద ఇంజినీర్ల పర్యవేక్షణలో ఇండ్ల నిర్మాణం జరిగేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. నందనవనం,మంకాల్ ఇండ్ల సమస్యకు త్వరలో పరిష్కారం చూపిస్తమని మంత్రి పేర్కొన్నారు.

# ఒకే దేశం - ఒకే ఎన్నిక ప్రజాస్వామ్యానికి విరుద్ధంగా ఉంది : విజయ్



**హైదరాబాద్:నవంబర్ 3 (పిసిడబ్ల్యూ న్యూస్):** దేశమంతా ఒకేసారి ఎన్నికలు నిర్వహించేలా కేంద్ర ప్రభుత్వం చేపట్టిన 'జమిలి' ప్రతిపాదనను ప్రముఖ సినీ నటుడు, తమిళగ వెట్రి కళగం (టీవీకే) పార్టీ వ్యవస్థాపకుడు విజయ్ వ్యతిరేకించారు.ఒకే దేశం – ఒకే ఎన్నికను అమలు చేసే ప్రయత్నం ప్రజాస్వామ్యానికి విరుద్ధంగా ఉందని, ఈ చర్యను ఖండిస్తున్నట్లు పేర్కొన్నారు. తన పార్టీ జిల్లా ఆఫీస్ బేరర్లు, కార్యవర్గ సభ్యులతో ఆదివారం తొలిసారి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా టీవీకేని సంస్థాగతంగా బలోపేతం చేయడం, ప్రజలకు చేరువయ్యే అంశాలపై ప్రధానంగా చర్చించి 26 తీర్మానాలను ఆమోదించారు. ఈ సందర్భంగా డీఎంకే, బీజేపీ పాలనపై మండిపడిన విజయ్..తమిళనాడులో శాంతిభద్రతల అంశంపై విమర్శలు గుప్పించారు. తమిళనాడులో కులగణన చేపట్టాలని కోరిన ఆయన.. పరందూర్ విమానాశ్రయం ప్రాజెక్టును రద్దు చేయాలని డిమాండ్ చేశారు. నిర్దేశిత గడువు నిర్దేశించుకొని క్రమంగా మద్యం దుకాణాలను మూసివేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు.అలాగే, బీజేపీ సారథ్యంలోని కేంద్ర ప్రభుత్వం తీరుపైనా విమర్శలు చేశారు. జాయింట్ పార్లమెంటరీ కమిటీ రివ్యూలో ఉన్న వక్ఫ్ సవరణ బిల్లు– 2024ను ఫెడరలిజంపై దాడిగా పేర్కొన్నారు. ఈ సవరణ బిల్లును ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. నీట్ను రద్దు చేయాలన్న డిమాండ్కు మద్దతుగా నిలిచిన విజయ్.. విద్యను ఉమ్మడి జాబితా నుంచి రాష్ట్ర జాబితాలోకి మార్చాలని కోరారు. తమిళనాడు ప్రజల సామరస్యత, ఐక్యత కోసం పనిచేసే తమ పార్టీ సిద్ధాంతం లౌకిక వాదం, సామాజిక న్యాయమేనన్నారు.

# కంటి వైద్య శిబిరాన్ని పేద ప్రజలు వినియోగించుకోవాలి: మంత్రి జూపల్లి



## - అనూష ప్రాజెక్ట్ ప్రైవేట్ లిమిటెడ్ అధినేతను అభినందించిన మంత్రి జూపలి

**అచ్చంపేట:నవంబర్ 3 (పిసిడబ్ల్యూ న్యూస్):** అనూష ప్రాజెక్ట్ ప్రైవేట్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ జలంధర్ రెడ్డి ఆధ్వర్యంలో దేశంలోనే పేరుగాంచిన మద్రాస్ కు చెందిన శంకర నేత్రలయం వారు ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసులో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు.వైద్య శిబిరాన్ని రాష్ట్ర ఎక్సైజ్ పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడారు. ప్రతి ఒక్కరూ విద్య వైద్యానికి ప్రాధాన్యత ఇవ్వాలని, ఎంత ఉన్నత స్థాయికి ఎదిగినా ఉన్న ఊరును అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న అనూష ప్రాజెక్ట్ ప్రైవేట్ లిమిటెడ్ అధినేత జలంధర్ రెడ్డిని మంత్రి అభినందించారు. భవిష్యత్తులో మరింత ఉన్నత స్థాయికి ఎదిగి, పేద ప్రజల కోసం మరెన్నో సేవా కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. ఎమ్మెల్యే వంశీకృష్ణ మాట్లాడుతూ.. మనిషి శరీరంలో ప్రధాన అవయం కన్ను. కళ్ళు లేకపోతే ఈ ప్రపంచమంతా చీకటి మయంగా ఉంటుంది. కన్ను ద్వారానే పరిజ్ఞానం జ్ఞానం వస్తుంది. చాలామంది పేదలు కంటి సమస్యతో ఇబ్బందులు పడుతున్నారు. హైదరాబాద్ వెళ్లి ఆపరేషన్ చేయించుకునే ఆర్థిక స్తోమత ఉండదు. అలాంటి వారి కోసమే ప్రత్యేకంగా అధునాతనమైన సౌకర్యాలతో కంటి వైద్య శిబిరం నిర్వహించడం జరుగుతుందన్నారు. ప్రతి ఒక్కరూ ఈ సేవలను వేయించుకోవాలని సూచించారు. మద్దిమడుగు సమీపంలో కృష్ణానదిపైన తీగల వంతెన నిర్మాణానికి నిధులు కేటాయించాలని నల్లమల్ల ప్రాంత ప్రజల తరఫున జలంధర్ రెడ్డి మంత్రికి, ఎమ్మెల్యేకు విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వ అనుమతితో ముఖ్యమంత్రి సహకారంతో ఖచ్చితంగా తీగల వంతెన నిర్మాణానికి కృషి చేస్తామని మంత్రి తెలిపారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ గంగాపురం రాజేందర్, మున్సిపల్ చైర్మన్ గార్లపాటి శ్రీనివాసులు, వ్యవసాయ మార్కెట్ చైర్మన్ రజిత మల్లేష్, విజయ డైరీ చైర్మన్ నర్సయ్య యాదవ్, ఉమామహేశ్వరం చైర్మన్ మాధవరెడ్డి ఉన్నారు.

# ఛత్తీస్‌ఘడ్, సుక్మా జిల్లాలో బద్రతా బలగాల పై మావోయిస్టుల మెరుపు దాడి..

**భద్రాచలం,నవంబర్ 3 (పిసిడబ్ల్యూ న్యూస్):** ఛత్తీస్ ఘడ్ రాష్ట్రంలోని సుప్మా జిల్లాలో ని జాగరగుండ వారపు సంతలో విధులు నిర్వహిస్తున్న సైనికులపై మావోయిస్టులు మరణాయుధాలతో విరుచుకుపడ్డారు.గాయపడిన సైనికులు కరటం దేవా, సోధి కన్నగా పోలీసులు ధ్రువీకరించారు. తీవ్రంగా గాయపడిన ఇద్దరు జవాన్లను ప్రధమ చికిత్స కోసం జాగురుగుండ ప్రభుత్వ హాస్పిటల్ కు తరలించారు. సుక్మా జిల్లా జాగురుగుండ పోలిస్టేషన్ పరిధిలోని వారపు సంతలో ఘటన చోటు చేసుకున్నట్లు ధ్రువీకరించిన పోలీసులు .. దాడి అనంతరం తప్పించుకున్న మావోయిస్టులకోసం సెర్చ్ ఆపరేషన్ కొనసాగుతున్నట్లు వెల్లడించారు.



# కరాటే క్రీడాకారునికి ఆర్థిక సహాయం అందజేసిన వరంగల్ ఎంపీ డా.కడియం కావ్య, ఎమ్మెల్యే కడియం శ్రీహరి




**హనుమకొండ ప్రతినిధి, నవంబర్ 3 (పిసిడబ్ల్యూ న్యూస్):** అంతర్జాతీయ కరాటే ఛాంపియన్ షిప్ కు ఎంపికైన క్రీడాకారునికి మాజీ ఉపముఖ్యమంత్రి స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి, వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య కరాటే క్రీడాకారుడు సార్థక్ కుమార్ ప్రయాణ ఖర్చుల నిమిత్తం ఆర్థిక సహాయం అందించి చేయూతనిచ్చారు. జఫర్ గడ్ మండలం, ఓబులాపురం గ్రామానికి చెందిన సార్థక్ కుమార్ ఈ నెల 6వ తేదీన గోవాలో జరగనున్న అంతర్జాతీయ వరల్డ్ కప్ కరాటే ఛాంపియన్ షిప్ కు ఎంపికి అయ్యారు. నిరుపేద కుటుంబానికి చెందిన బాలుడి పరిస్థితి తెలుసుకున్న ఎంపీ, డా.కడియం కావ్య, ఎమ్మెల్యే కడియం శ్రీహరి. ఈ మేరకు హనుమకొండ, కనకదుర్గ కాలనిలోని వారి క్యాంపు కార్యానికి బాలుడిని పిలిపించి కడియం ఫౌండేషన్ ద్వార ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే, ఎంపీ మాట్లాడుతూ.. క్రీడాకారులను రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాల ప్రోత్సహిస్తుందని అన్నారు. భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఈ సందర్భంగా సార్థక్ కుమార్ ను వారు ప్రోత్సహించారు.ఈ కార్యక్రమంలో ఓబులాపురం మాజీ సర్పంచ్ నీరజా రెడ్డి, ఇతర నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# జంగా రాఘువ రెడ్డి కుమార్తె వివాహానికి హాజరైన వరంగల్ ఎంపీ డా. కడియం కావ్య ఎమ్మెల్యే కడియం శ్రీహరి

- నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎంపీ కడియం కావ్య, ఎమ్మెల్యే కడియం శ్రీహరి



**హనుమకొండ ప్రతినిధి, నవంబర్ 3 (పిసిడబ్ల్యూ న్యూస్):** మడికొండ సత్యసాయి కన్వెన్షన్ లో జరిగిన తెలంగాణ రాష్ట్ర ఆయిల్ సీడ్స్ గ్రోయర్స్ ఫెడరేషన్ చైర్మన్ జంగా రాఘవ రెడ్డి కుమార్తె వివాహానికి వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య, మాజీ ఉప ముఖ్యమంత్రి స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి హాజరయ్యారు. ఈసందర్భంగా నూతన వధూవరులైన డాక్టర్ నికితా రెడ్డి, డాక్టర్ అవినాష్ రెడ్డి లను ఆశీర్వదించి, శుభాకాంక్షలు తెలియజేశారు.

# కాంగ్రెస్ సర్కార్‌కు ధన్యవాదలు తెలిపిన నూతన ఉపాధ్యాయులు

- నర్సంపేట నియోజకవర్గ కన్వీనర్
- డీసీసీ అధికార ప్రతినిధి తక్కళ్లపల్లి రవీందర్ రావు



**నర్సంపేట ప్రతినిది, నవంబర్ 03 (పిసిడబ్ల్యూ న్యూస్):** నర్సంపేట నియోజకవర్గంలో ఖానాపురం మండలం అశోకనగర్ గ్రామంలో డిఎస్సి 2024 గ్రామానికి చెందిన యువకులు యువతలు స్కూల్ అసిస్టెంట్ గా జగటి సంపత్, జాడి నరేష్, ఎస్జీటీలుగా సింగరబోయిన శృతి, జాడి రాధా, నిరటి మాధవి, నిరటి కిరణ్, ఎల్ది విజయ్ రాపోలు మురళిరాఘవేంద్ర పోస్టింగ్ లు పొందినవారిని సన్మానించిన తక్కలపల్లి రవీందర్ రావు మాట్లాడుతూ ఎన్నికలలో ఇచ్చిన హామీ మేరకు నిరుద్యోగులకు ఉద్యోగాల కల్పనకు కట్టుబడి వచ్చిన ఆరు నెలల్లోనే ఉద్యోగాలు కల్పించడం జరిగిందని అలాగే అశోక్ నగర్ గ్రామంలో ఇంతకుముందు ఏన్నాండు లేని రీతిలో 8 మందికి ఒకేసారి రావడం అందుకు నిదర్శనమని మరియు ఆర్మీ,పోలీస్ విభాగాలలో అశోక్ నగర్ గ్రామం నుంచి 75 మంది ఉండడం గొప్ప విషయంఅని అన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షులు ఎల్ది శ్రీనువాస్ గౌడ్ మండల్ వర్కింగ్ ప్రెసిడెంట్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ గట్టి సారంగపని ఎస్సి సెల్ మండల అధ్యక్షులు జాడి అచ్యుత్ అయోధ్యనగర్ గ్రామ పార్టీ అధ్యక్షులు గుండ్ల యాకన్నా, మాజి వార్డ్ మెంబార్ పొనుగోటి ప్రవీణ్, గ్రామ ఉపాధ్యక్షులు బండి సంజీవ కర్ల రాజేందర్ ఈసం నరసయ్య బుర్ర మురళి ఎస్సి సెల్ గ్రామ అధ్యక్షులు జాడి వెంకటేష్ యూత్ అధ్యక్షులు కుస మునిధర్ బీసీ సెల్ అధ్యక్షులు ,కదూర్ సారయ్య బొంపెల్లి అనిల్, రసాల రమేష్, జాడి కిరణ్ ఇరుప లక్ష్మణ్ బుడిగే కొమురయ్య కదూర్ సమ్మయ వజ్జ శ్రావణ్ వేంపల్లి సాయి గట్టి రవి ఓడపెల్లి రాజు అలకుంట రాజు గోనెల మురళి బుడిగే రాజు వట్టం సతీష్ తదితరులు పాల్గొన్నారు.



# సీఎం రేవంత్ రెడ్డికి ఘన స్వాగతం పలికిన ఎంపీ డా. కడియం కావ్య, ఎమ్మెల్యే కడియం శ్రీహరి



**హనుమకొండ ప్రతినిధి, నవంబర్ 3 (పిసిడబ్ల్యూ న్యూస్):** హన్మకొండ జిల్లా పర్యటనలో భాగంగా తెలంగాణ రాష్ట్ర ఆయిల్ సీడ్స్ చైర్మన్ జంగా రాఘవరెడ్డి కూతురు వివాహ వేడుకలకు మడికొండకు చేరుకున్న ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి కి వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య, మాజీ ఉప ముఖ్యమంత్రి స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి పుష్ప గుచ్ఛం అందజేసి ఘన స్వాగతం పలికారు.

# రెండో రాజధానిగా వరంగల్ అభివృద్ధి: మంత్రి పొంగులేటి




**హనుమకొండ ప్రతినిధి, నవంబర్ 3 (పిసిడబ్ల్యూ న్యూస్):** వరంగల్ భద్రకాళి అమ్మవారి ఆలయాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తామని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. ఆదివారం అమ్మవారిని దర్శించుకుని మీడియాతో మాట్లాడారు. 'ఆలయ మాడ వీధులను త్వరితగతిన పూర్తి చేస్తామని, భద్రకాళి చెరువు కబ్జా చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటాం. సర్వే చేయించి నిర్మాణాలను తొలగిస్తామన్నారు. వరంగల్ ను రాష్ట్రానికి రెండో రాజధానిగా అభివృద్ధి చేస్తాం. కేంద్రం అనుమతిస్తే మామునూరు విమానాశ్రయం అందుబాటులోకి వస్తుందన్నారు.

# శోభారాణి అంతిమ యాత్రలో పాల్గొన్న పరకాల మున్సిపల్ చైర్మన్, నేతలు

- శోభారాణి భౌతికకాయానికి నివాళులర్పించిన మున్సిపల్ చైర్మన్ సోదా అనిత-రామకృష్ణ, నేతలు



**పరకాల, నవంబర్ 3 (పీసీడబ్ల్యూ న్యూస్):** పరకాల పట్టణం లోని మాధురి ఫ్యాన్సీ క్లాత్ స్టోర్స్ యజమాని ఎల్లంకి వీరేష్ సతీమణి కీ,,శే,, ఎల్లంకి శోభారాణి ఆదివారం అనారోగ్యంతో మృతి చెందగా.., ఈ విషయం తెలుసుకొని, శోభారాణి పార్థివ దేహానికి పూలమాలవేసి నివాళులర్పించి అంతిమయాత్రలో పాల్గొన్న పరకాల మున్సిపల్ చైర్మన్ సోదా అనిత-రామకృష్ణ, కాంగ్రెస్ నాయకులు బండి శ్రీధర్ పాల్గొన్నారు.

# సోషలిస్టు సమాజంకై పోరాడుదాం!

- అమరుల త్యాగాలను ఎత్తి పడదాం
- సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ప్రజా పంథా పెద్దపల్లి డివిజన్ కార్యదర్శి తోకల రమేష్





**రామగుండం,నవంబర్ 03 (పిసిడబ్ల్యూ న్యూస్):** భూమి భక్తి ఈ దేశ విముక్తి కోసం పోరాడి అమరులైన వీరులను స్మరించుకుంటూ నవంబర్ (1) నుంచి (9) వరకు సంస్మరణ సభలు జరపమని రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగాతేది 03:10:2024 నాడు రామగుండం హౌసింగ్ బోర్డు కాలనీ వద్ద ఉన్న అమరుడు కత్తేరమల్ల పోచన్న స్మారక స్థూపం వద్ద జరిగిన సభకు సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ జిల్లా నాయకులు కామ్రేడ్ గూడూరి వైకుంఠం అధ్యక్షత వహించగా సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ప్రజాపంథా పెద్దపల్లి డివిజన్ కార్యదర్శి తోకల రమేష్ మాట్లాడుతూ అమరవీరులు చూపిన బాటలో పయనిస్తూ ఎర్రజెండాను మరింత ఎరుపెక్కి విధంగా మనమందరం పనిచేయాలని అలా పని చేసినప్పుడే మనం అమరవీరులకు ఇచ్చే గౌరవం అని అన్నారు. అమరుల స్ఫూర్తితో ప్రజా ఉద్యమాలు ఉధృతం చేయాల్సిన సమయం వచ్చిందని వారి ఆశయ సాధన కోసం నిరంతరం విప్లవ బాటలో పేదల రాజ్యం కోసం పోరాటం చేయడమే వారికి మనమిచ్చే నిజమైన నివాళి అని వారన్నారు. అమరుల ఆశయ సాధన కోసం మనమందరం పునరంకితం కావాలని పిలుపునిచ్చారు. (CPI ML) మాస్ లైన్ ప్రజా పంథా పెద్దపల్లి డివిజన్ కార్యదర్శి తోకల రమేష్ , అంతర్గాం మండల కార్యదర్శి గుమ్మడి వెంకన్న జిల్లా నాయకులు గూడూరి వైకుంఠం,మార్త రాములు గొల్లపల్లి చంద్రయ్య తీగుట్ల రాములు, పెండ్యాల ఓదెలు, కలువల రాయమల్లు,గుండ్ల పోశం తదితరులు పాల్గొన్నారు.

# ధర్మ సమాజ్ పార్టీ ముఖ్య కార్యకర్తల మహా సమ్మేళనం



**చిట్యాల, నవంబర్ 3 (పిసిడబ్ల్యూ న్యూస్):** హైదరాబాద్ ఆదిభట్లలో జరిగే కార్రమాన్ని విజయవంతం చేసేందుకు జయశంకర్ భూపాలపల్లి జిల్లా చిట్యాల మండలం నుండి బయల్దేరడము జరిగింది.ఈ సందర్భంగా జిల్లా కోశాధికారి శీలపాక నాగరాజ్ మాట్లాడుతూ 90శాతం బీసీ, ఎస్సీ,ఎస్టీ ప్రజలకు విద్య, వైద్యం, ఉపాధి, భూమి, ఇల్లు ఈ ఐదు నెరవేరాలంటే అది ధర్మ సమాజ్ పార్టీ తోనే సాధ్యమని డా. విశారదన్ మహారాజ్ పిలుపునివ్వడం జరిగింది. భారత రాజ్యాంగం వచ్చి 75 సంవత్సరాలైనా ఇప్పటివరకు ఈ బీసీ ఎస్సీ ఎస్టీ ప్రజలకు చేసింది ఏమీ లేదని అన్నారు మండల నాయకులు పుల్ల అశోక్ నేరెళ్ల రమేష్ పుల్ల సతీష్ పుల్ల గణేష్ శ్యామ్ రాజు మరియు సందీప్ తదిత రులు పాల్గొన్నారు.

# నూతన దంపతులను ఆశీర్వదించిన మాజీ ఎంఎల్ఏ పెద్ది సుదర్శన్ రెడ్డి స్వప్న



**నర్సంపేట ప్రతినిది, నవంబర్ 03 (పిసిడబ్ల్యూ న్యూస్):** మడికొండలోని సత్యసాయి రెడ్డి గార్డెన్నో రాష్ట్ర ఆయిల్ ఫెడ్ కార్పొరేషన్ చైర్మన్ జంగా రాఘవరెడ్డి కుమార్తె డా.నికిత రెడ్డి-అవినాష్ రెడ్డి వివాహానికి పెద్ది సుదర్శన్ రెడ్డి స్వప్న దంపతులు హాజరై, నూతన వధూవరులను ఆశీర్వదించిన్నారు.

# నాలుగవ తరగతి ఉద్యోగుల సమస్యలపై ఎమ్మెల్యేకి వినతి



**మంచిర్యాల జిల్లా ప్రతినిధి, నవంబర్ 3 (పిసిడబ్ల్యూ న్యూస్):** మంచిర్యాల జిల్లా పరిషత్ కార్యాలయ ఆవరణంలో జిల్లా అధ్యక్షులు గీట్ల సుమీత్ అధ్యక్షతన తెలంగాణ నాల్గవ తరగతి ఉద్యోగుల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కార్యవర్గ సభ్యులు మరియు ఉద్యోగ సభ్యులు అందరు హాజరైనారు. అనంతరం అందరు కలిసి మంచిర్యాల నియోజకవర్గ శాసనసభ్యులు కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావుని ఉద్యోగుల సమస్య గురించి, మరియు కాలేజీ రోడ్ యందు యూనియన్ స్థలం గురించి వారికి తెలియజేశారు. వారి సమస్యల పరిష్కారానికి ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించి న్యాయం చేస్తా అని చెప్పడం జరిగిందని యూనియన్ నాయకులు తెలిపారు. మా సమస్యల పట్ల సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు కి నాలుగవ తరగతి ఉద్యోగులు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలోజిల్లా అధ్యక్షులు గీట్ల సుమీత్, సెక్రటరీ గోవర్ధన్, కోశాధికారి శ్రీనివాస్,జిల్లా కార్యవర్గ సభ్యులు మరియు ఉద్యోగ సభ్యులు పాల్గొన్నారు.

# స్మశాన వాటికకు దారి చూపాలని ఎమ్మెల్యేకు వినతి

**రామడుగు, నవంబర్ 3(పీసీడబ్ల్యూ న్యూస్):** రామడుగు మండలంలోని గోపాలరావుపేట బేడ బుడగ జంగం ( ఎస్సీ) కులానికి చెందిన స్మశాన వాటికకు త్రోవ విషయంలో ప్రతిసారి ఇబ్బందులు కలుగుతున్నాయని స్థానిక ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ఇంటి వద్దకు భారీగా కులస్తులు తరలివచ్చి తమ గోడును విన్నవించుకున్నారు. కొద్ది సంవత్సరాల నుండి స్మశాన వాటికలో తమకుల ఆచారం ప్రకారం దహన సంస్కారాలు నిర్వహించుకుంటున్నారని కానీ ఇప్పుడు ఇతర కులస్తులు మీకు వెళ్లడానికి త్రోవ లేదు అని ప్రతిసారి దాన సంస్కారాలకు అడ్డుపడుతున్నారని ఎమ్మెల్యేకు విన్నవించుకున్నారు. ఇప్పటికైనా స్మశాన వాటికకు వెళ్లడానికి శాశ్వత త్రోవ చూపాలని ఎమ్మెల్యేను కోరారు. కులస్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# నూతన ఎన్‌వి కన్వెన్షన్ హాల్ ప్రారంభం





**హనుమకొండ ప్రతినిధి: నవంబర్ 3 (పీసీడబ్ల్యూ న్యూస్):** హనుమకొండ GMR బృందావన్ అపార్ట్మెంట్స్, వడ్డేపల్లి లో చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ నీలం సుహాస్ ఆధ్వర్యంలో నూతన ఎన్‌వి కన్వెన్షన్ హాల్ ప్రారంభించారు. సెంట్రల్ A/C, 10,000 స్క్వేర్ ఫీట్ ఏరియా, లగ్జరీ బాంకెట్ హాల్, విశాలమైన పార్కింగ్,1000 అతిధులకు అణువుగా, వివిధ శుభ కార్యాలకు వేదికగా ఎన్‌వి కన్వెన్షన్ హాల్ ఉంటుందని చైర్మన్ సుహాస్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే వినయ్ భాస్కర్, పట్టణ పుర ప్రముఖులు, ప్రముఖులు, బంధువులు, స్నేహితులు, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## సీఎం రేవంత్ రెడ్డికి ఘన స్వాగతం పలికిన ఎమ్మెల్యే కే ఆర్ నాగరాజు



**హనుమకొండ ప్రతినిధి, నవంబర్ 3 (పీసీడబ్ల్యూ న్యూస్):** హనుమకొండ జిల్లా మడికొండ సత్యసాయి కన్వెన్షన్ హాల్ లో తెలంగాణ రాష్ట్ర ఆయిల్ సీడ్స్ కార్పొరేషన్ చైర్మన్ జంగా రాఘవ రెడ్డి కుమార్తె వివాహ మహోత్సవానికి విచ్చేసిన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి కి వర్ధన్నపేట ఎమ్మెల్యే, విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు పుష్పగుచ్చం అందజేసి ఘనస్వాగతం పలికారు. ఆయన వెంట పార్టీ నాయకులు, అధికారులు ఉన్నారు.

## చిన్నారికి లక్ష రూపాయల ఆర్థిక సహాయం అందించిన మంత్రి కొండ సురేఖ



**టేకుమట్ల, నవంబర్ 3(పిసిడబ్ల్యూ న్యూస్):** జయశంకర్ భూపాలపల్లి టేకుమట్ల మండలం రాఘవాపూర్ గ్రామానికి చెందిన దండ్రే రమేష్ కవిత దంపతుల చిన్న కూతురు మహాలక్ష్మి డికాంపెన్సటేడ్ లివర్ డిసీజ్ తో హైదరాబాద్ బంజారహిల్స్ లోని రెయిన్బో చిల్డ్రన్స్ హాస్పిటల్ లో చికిత్స పొందుతుండగా విషయం తెలుసుకున్న దేవాదాయ శాఖ మంత్రి కొండ సురేఖ ఆదివారం రాత్రి హాస్పిటల్ కు వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం మహాలక్ష్మి ఆపరేషన్ కు సంబంధించిన వివరాలను హాస్పిటల్ వైద్యులను అడిగి తెలుసుకున్నారు. మహాలక్ష్మి లివర్ ట్రాన్స్ ప్లాంట్ కు మొత్తంగా దాదాపు 30 లక్షల వరకు ఖర్చు అవుతుందని హాస్పటల్ వైద్య బృందం తెలుపగా, తక్షణ ఆర్థిక సహాయం కింద తల్లిదండ్రులకు లక్ష రూ.లను మంత్రి కొండ సురేఖ అందజేశారు. మహా లక్ష్మి కుటుంబ సభ్యులకు మీకు అండగా నేనున్నానంటూ మనో ధైర్యాన్ని కల్పిస్తూ, భరోసా అందించినట్లు వారు తెలియజేశారు.

## చెరువులో మునిగి ఇద్దరు యువకులు మృతి..

**నిజామాబాద్,నవంబర్ 3(పిసిడబ్ల్యూ న్యూస్):** నిజామాబాద్ జిల్లాలో తీవ్ర విషాదం చోటు చేసుకుంది. చెరువులో మునిగి ఇద్దరు యువకులు మృతి చెందిన ఘటన ఆదివారం మోపాల్ మండలం మంచిప్పలో చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళ్తే..హైదరాబాద్‌కు చెందిన కొందరు మంచిప్పలోని దర్గాకు వచ్చారు. దర్శనం అనంతరం వీరిలో ఇద్దరు యువకులు సరదగా స్థానిక పెద్ద చెరువులో దిగి నీట మునిగారు. స్థానికులు గమనించి వెంటనే కుటుంబ సభ్యులకు సమాచారం ఇచ్చారు.

# డైట్, కాస్మోటిక్స్ చార్జెస్ పెంపు

- ముఖ్యమంత్రికి రేవంత్ రెడ్డి కృతజ్ఞతలు
- సైనిక్ స్కూల్ విద్యార్థులు, ఉపాధ్యాయులు





**నర్సంపేట ప్రతినిధి, నవంబర్ 03(పిసిడబ్ల్యూ న్యూస్):** నర్సంపేట నియోజకవర్గంలోని అశోక్ నగర్ సైనిక పాఠశాలలో డైట్ మరియు కాస్మోటిక్ చార్జీలు పెంచడం పట్ల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క కి కృతజ్ఞతలు తెలిపే ఉద్దేశంతో ఆదివారం రోజు విద్యార్థులు మరియు ఉపాధ్యాయులతో సమావేశం నిర్వహించడం జరిగిందని ప్రిన్సిపల్ గట్ల సురేందర్ ఒక ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ 2017 తర్వాత డైట్ మరియు కాస్మోటిక్ చార్జీలు పెంచడం జరగలేదని ,పెరిగిన నిత్యవసర వస్తువుల ధరల కారణంగా దాదాపుగా చాలా గురుకులాల్లో విద్యార్థులకు గత కొంతకాలంగా పౌష్టికాహారం అందించడంలో కొంత ఇబ్బందులు ఏర్పడ్డాయని విద్యార్థులకు తెలిపారు. అయితే మానవతా దృక్పథంతో నాణ్యమైన ఆహారాన్ని విద్యార్థులకు అందించినప్పుడే, నాణ్యమైన చదువులు సాధ్యం అవుతాయనే ఆలోచనతో సుమారు 40% డైట్ మరియు కాస్మటిక్ చార్జీలు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మరియు డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క దీపావళి సందర్భంగా విద్యార్థులకు ఒక కానుకగా ప్రకటించడం జరిగింది.ఈ పెంపుదల వల్ల ఇప్పుడు విద్యార్థులకు పౌష్టిక ఆహారాన్ని అందించడం కొంత సులభం అవుతుందని తెలిపారు. ఈ పెంపుదల పట్ల విద్యార్థులు తమ సంతోషాన్ని వ్యక్తం చేస్తూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, డిప్యూటీ సీఎం బట్టి విక్ర విక్రమార్క కి, ట్రైబల్ వెల్ఫేర్ ప్రిన్సిపల్ సెక్రెటరీ శరత్ నాయక్ కి మరియు గురుకుల కార్యదర్శి సీతాలక్ష్మి కి కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ సమావేశంలో డిగ్రీ వైస్ ప్రిన్సిపల్ కుమార్ ,కళాశాల వైస్ ప్రిన్సిపాల్ సాయిలు మరియు ఇతర ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు అని తెలిపారు.

# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

- గురువులను సన్మానించిన విద్యార్థులు



**రామడుగు, నవంబర్ 3 (పిసిడబ్ల్యూన్యూస్):** ఏకంగా14 ఏళ్లకు వారు చదువుకున్న చిన్నప్పటి జ్ఞాపకాలు నెమరు వేసుకునడం కోసం పాఠశాల చదువుకున్న గ్రామంలో ఒకే వేదికపై కలిశారు..రామడుగు మండలం గోపాలరావుపేట గ్రామంలోని చైతన్యపాఠశాల2009-10ఎస్ఎస్సి బ్యాచ్ కి చెందిన విద్యార్థులు గోపాల్ రావు పేట గ్రామంలోని వైశ్య భవన్ లో అపూర్వ విద్యార్థుల సమ్మేళనం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాఠశాల కరస్పాండెంట్ సంకిటి తిరుపతిరెడ్డిహాజరయ్యారు.అనంతరం ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు తమ జీవనశైలిని అనుభవాలను ఒక్కొక్కటిని గురువుల ముందు ఉంచారు. చిన్ననాడు పాఠశాలలో చదువుకున్న జ్ఞాపకాలను మిత్ర సంఘం నెమరు వేసుకున్నారు. భవిష్యత్తులో మిత్రులలో ఎవరికైనా ఏ ఆపద వచ్చినా తోటి మిత్రులందరూ కష్ట నష్టాలను పంచుకోవాలని నిర్ణయించుకున్నారు. ఈ సందర్భంగా అప్పటి గురువులను విద్యార్థుల బృందంశాలువా కప్పి ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఆడెపు మనోజ్ కుమార్ వీరస్వామి రవికుమార్ విద్యార్థులు పాల్గొన్నారు.

## రైతులు దళారుల చేతిలో మోసపోకుండా పిఎసిఎస్ కొనుగోలు కేంద్రాలలో దాన్యం అమ్ముకోవడం వలన రైతులకు ప్రభుత్వం గిట్టుబాటు ధర కల్పిస్తుంది



**ములుగు జిల్లా, నవంబర్ 03 (పిసీడబ్ల్యూ న్యూస్):** గోవిందరావుపేట మండల కేంద్రంలోని చల్వాయి గ్రామంలో పిఎసిఎస్ ధాన్యం కొనుగోలు సెంటరు ప్రారంభించడం జరిగింది ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పైడాకుల కృష్ణమూర్తి ముఖ్య అతిథిగా హాజరై రైతులు ఎలాంటి ఆందోళనకు గురి కావద్దని ఈ ప్రభుత్వం ఆఖరి గింజ వరకు కొనుగోలు చేస్తుందని సన్నధాన్యానికి గిట్టుబాటు ధర ఇస్తూ 500 బోనస్ కూడా ఇస్తుందని చెప్పి అన్నారు అలాగే ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ గోవిందరావుపేట సీఈవో నిమ్మల తిరుపతి మాట్లాడుతూ రైతులు సకాలంలో ధాన్యాన్ని ఆరబెట్టి ధాన్యం కొనుగోలు కేంద్రం ఇన్చార్జిలకు సహకరిస్తూ మీ యొక్క ధాన్యాన్ని పూర్తిగా కొనే బాధ్యత మాదే అని చెప్పి ఏ గ్రేడు ధాన్యానికి 2320 రూపాయలు మరియు కామన్ ధాన్యానికి 2300 రూపాయలు గిట్టుబాటు ధర ప్రభుత్వం ఇస్తుంది మరియు సన్న ధాన్యానికి బోనస్ కూడా 500 ప్రకటించడం జరిగింది అది కూడా మీకు సన్న రకానికి వస్తుంది అని అన్నారు ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ డైరెక్టర్ కన్నోజు సదానందం మరియు పిఎసిఎస్ సెంటర్ ఇన్చార్జ్ చిక్కుల్ల వెంకటేష్ మరియు కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి తేళ్ల హరిప్రసాద్ మరియు మాజీ ఎంపీటీసీ చాపల ఉమాదేవి నరేందర్ రెడ్డి మరియు మాజీ సర్పంచ్ మేకల సుదర్శన్ మరియు కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షులు వేల్పుగొండ ప్రకాష్ మరియు ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు పడిదల సాంబయ్య మరియు మాజీ వార్డు సభ్యురాలు ఏదుల రాధిక మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు కాసర్ల రాంబాబు సామ శీను బండమీది అశోకు గుంటి సంపత్ పొన్నం సాయి శివరాత్రి బిక్షపతి మరియు రైతులు చాపల సోమిరెడ్డి ధరావత్ రంజిత్ గోద కనకయ్య సుర్ణ సంపత్ మీసా రవి చాపల ఇంద్రారెడ్డి మరియు అమ్మాలి సంఘం సభ్యులు తదితరులు పాల్గొనడం జరిగింది.

# దళితుల ఐక్యతకు పాటుపడాలి

- దళితులు ఐక్యంగా ఉంటూ రాజ్యాధికారం కోసం పాటుపడాలి



**నర్సంపేట ప్రతినిధి, నవంబర్ 03(పిసిడబ్ల్యూ న్యూస్):** నర్సంపేట నియోజకవర్గంలో చెన్నారావుపేట మండల కేంద్రంలోని ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించడం జరిగింది.ఈ యొక్క కార్యక్రమానికి ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి వరంగల్ జిల్లా కన్వీనర్ కడారి కుమార్, కో కన్వీనర్ సాదు నర్సింగారావు, ఉసిల్ల దయాకర్ ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడుతూ ఆగస్టు 1వ తారీఖున గౌరవ సుప్రీంకోర్టు ఆయా రాష్ట్రాలు ఎస్సీలను వర్గీకరించుకోవచ్చని ఇచ్చిన జడ్జిమెంట్ రాజ్యాంగ విరుద్ధమని దళితుల మధ్య వి ద్వేషాలు సృష్టిస్తూ మాల మాదిగలను విడగొట్టడానికి కుట్రలు పండుతున్నారని దళితులంతా ఐక్యంగా ఉండి తమ హక్కులను అలాగే రాజ్యాధికారం కోసం పాటుపడాలని వారు పిలుపునిచ్చారు. చెన్నారావుపేట ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి చెన్నారావుపేట మండల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకొని వారికి నియామక పత్రాలు ఇవ్వడం జరిగింది. చెన్నారావుపేట మండల కన్వీనర్ గా కడగండ్ల యాకయ్య, కో కన్వీనర్లుగా బొల్లె పల్లి మల్లస్వామి, పోతురాజు నరసయ్య, శీలం శంకర్ సాదు రాజులను ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో కడగండ్ల అశోక్ రావు, ఆశోధ నర్సింగం, పత్రి అశోక్, కారు కరుణాకర్, కంచరదాసు రాజు కనుకుల శ్రీను సాలయ్య,బాబు పత్యం కనకరాజు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన సీఎం రేవంత్ రెడ్డి, వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు



**హనుమకొండ ప్రతినిధి, నవంబర్ 3 (పిసిడబ్ల్యూ న్యూస్):** మడికొండ సత్యసాయి గార్డెన్స్ లో స్టేట్ ఆయిల్ ఫెడ్ కార్పొరేషన్ చైర్మన్ జంగా రాఘవ రెడ్డి కూతురు నిఖిత రెడ్డి - అవినాష్ రెడ్డి ల వివాహానికి విచ్చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, కొండా సురేఖ, ధనసరి అనసూయ సీతక్క మహబూబాబాద్ ఎంపీ బలరాం నాయక్ తో కలిసి వర్ధన్నపేట ఎమ్మెల్యే, విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు నూతన దంపతులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ గుండు సుధారాణి, ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర జిల్లా మండల గ్రామ స్థాయి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఝాన్సీ రెడ్డిని పరామర్శించిన సీఎం రేవంత్ రెడ్డి , పిసిసి చీఫ్ మహేష్ కుమార్ గౌడ్





**తొర్రూరు/హైదరాబాద్ ప్రతినిధి, నవంబర్ 3 (పిసిడబ్ల్యూ న్యూస్):** కాంగ్రెస్ పార్టీ పాలకుర్తి నియోజకవర్గ ఇన్చార్జి హనుమండ్ల ఝాన్సీ రెడ్డి అక్టోబర్ 3 వ తేదీన మహబూబాబాద్ జిల్లా తొర్రూరు పట్టణంలో ఓ షాపింగ్ మాల్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొనడంతో ప్రమాదవశాత్తు వేదిక కూలి కాలు విరగడంతో పాటు తీవ్ర గాయాలయ్యాయి. హైదరాబాదులో గల ఆసుపత్రిలో చికిత్స పొందిన అనంతరం హైదరాబాద్ బంజారాహిల్స్ లో తన స్వగృహంలో విశ్రాంతి పొందుతున్న ఝాన్సీ రెడ్డి ని సీఎం రేవంత్ రెడ్డి , పిసిసి చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ , ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్ రెడ్డి , హైదరాబాద్ డీసీసీ అధ్యక్షులు రోహిన్ రెడ్డి ఝాన్సీ రెడ్డి ఇంటికి వెళ్లి పరామర్శించారు. ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. పాలకుర్తి నియోజకవర్గం అభివృద్ధిలో ప్రధాన భూమిక పోషించాలని, త్వరగా కోలుకొని ప్రజల మధ్య ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారం కోసం పాటుపడాలని ఆకాంక్షించారు. ఝాన్సీ రెడ్డి నీ పరామర్శించేందుకు బంజారాహిల్స్ లో గల తన స్వగృహానికి వెళ్లిన సీఎం రేవంత్ రెడ్డి , పిసిసి చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ , ప్రభుత్వ సలహాదారు నరేందర్ రెడ్డి , పాలకుర్తి నియోజకవర్గం ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి ఆహ్వానించి, పుష్పగుచ్చాలు అందజేసి, శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.

## ఆత్మబంధు ఫౌండేషన్ కార్యాలయం ఏర్పాటు: గాజర్ల అశోక్ వ్యవస్థాపకులు



**టేకుమట్ల, నవంబర్ 3 (పిసిడబ్ల్యూ న్యూస్):** టేకుమట్ల మండలంలోని వెలిశాల గ్రామానికి చెందిన గాజర్ల అశోక్ (ఐతు) హన్మకొండలోని గ్రీన్ స్కర్వ్ ప్లాజాలో ఆత్మబంధువు ఫౌండేషన్ ప్రారంభ వేడుకను భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు పలువురు ప్రముఖుల చేత ప్రారంభించడం జరిగింది అనంతరం మాట్లాడుతూ నిరుపేద ప్రజల సంక్షేమమే లక్ష్యంగా సంస్థ ఆవిర్భావం చేయడం శుభ పరిణామం అని అన్నారు ఆత్మబంధు ఫౌండేషన్ యొక్క ప్రధాన లక్ష్యాలు విద్య ఆరోగ్యం మహిళా సాధికారత పర్యావరణ పరిరక్షణ యువతకు ఉపాధి ఈ ఐదు అంశాల పైన ఫౌండేషన్ స్థాపించడం జరిగింది. ఆధునిక కాలంలో అత్యంత కీలకమైన అంశాలు సంకల్పించి ఆత్మబంధువులుగా యువతకు మార్గదర్శకులుగా ఆత్మబంధు సంస్థ ఆదర్శంగా పనిచేస్తూ అందరి మన్నలను పొందాలని మా వెలిశాల గ్రామ ప్రజల ఆత్మీయ మిత్రులు అభ్యుదయవాది గాజర్ల అశోక్ అన్న స్థాపిస్తున్న ఆత్మబంధు ఫౌండేషన్ ద్వారా అనుకున్న లక్ష్యాలు సాధించాలని ఆశిస్తూ వెలిశాల గ్రామ ప్రజలు శుభాకాంక్షలు తెలిపారు.

# సర్పంచ్, ఎంపిటిసి, జడ్పిటిసీ ఎన్నికల్లో మొట్టమొదటిసారిగా ఉమ్మడి జిల్లాలో ఎంఐఎం పోటీ

- పాతబస్తీని అన్ని రంగాల్లో అభివృద్ధి చేశారు కాబట్టే నాలుగు దశాబ్దాలుగా ఎంఐఎం విజయం
- ఇకనైనా ఎంఐఎం పై విమర్శలు మాని.. మత రాజకీయాలకు స్వస్తి పలికి కరీంనగర్ అభివృద్ధిపై దృష్టి సారించాలని బండి సంజయ్ కి సూచన
- ఎంఐఎం కరీంనగర్ అధ్యక్షుడు సయ్యద్ గులాం అహ్మద్ హుస్సేన్




**కరీంనగర్, నవంబర్ 03(పిసిడబ్ల్యూ న్యూస్):** స్థానిక సంస్థల ఎన్నికలైనా సర్పంచ్, ఎంపీటీసీ, జడ్పిటిసి ఎన్నికల్లో మొట్టమొదటిసారిగా, తమ అధినేత అసదుద్దీన్ ఒవైసీ సూచనలతో ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో ఎంఐఎం పార్టీ పోటీ చేయబోతుందని కరీంనగర్ ఎంఐఎం పార్టీ అధ్యక్షుడు సయ్యద్ గులాం అహ్మద్ హుస్సేన్ వెల్లడించారు. ఆదివారం కరీంనగర్ లోని గులాం అహ్మద్ నివాసంలో ఏర్పాటుచేసిన ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఎంఐఎం పార్టీ విస్తృతస్థాయి కార్యకర్తలు, ప్రజాప్రతినిధుల సమావేశం ఎంఐఎం పార్టీ అధినేత హైదరాబాద్ ఎంపీ బారిష్టర్ అసదుద్దీన్ ఓవైసీ ఆదేశాల మేరకు, గులాం అహ్మద్ హుస్సేన్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా గులాం అహ్మద్ హుస్సేన్ మాట్లాడుతూ ఉమ్మడి జిల్లాలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ వర్గాలను కలుపుకొని సర్పంచ్, ఎంపీటీసీ, జడ్పిటిసి ఎన్నికల్లో పోటీ చేస్తున్నామన్నారు. ఉమ్మడి జిల్లాలో స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేయడం కోసం ఆశావహులు ఆయా ప్రాంతాల్లో ఎంఐఎం పార్టీ బాధ్యులను సంప్రదించాలన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో ఏ పార్టీతో పొత్తు అనేది ఎంఐఎం హై కమాండ్ నిర్ణయిస్తుందన్నారు. ఉమ్మడి జిల్లాలో రాబోయే మున్సిపల్ ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని 75 కార్పొరేటర్, కౌన్సిలర్ సీట్లలో పోటీ చేస్తుందని చెప్పారు. కరీంనగర్ కార్పొరేషన్ లో రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో 25 సీట్లలో పోటీ చేసి కనీసం 20 సీట్లు గెలుచుకునేలా ప్రణాళికలు రూపొందించినట్లు చెప్పారు. మేయర్, డిప్యూటీ మేయర్ పదవులను సైతం చేజిక్కించుకుని మున్సిపల్ కార్పొరేషన్ పై ఎంఐఎం జెండా ఎగురవేస్తామన్నారు. రాష్ట్ర మంత్రులు పొన్నం ప్రభాకర్, శ్రీధర్ బాబుతో పాటు కాంగ్రెస్ ఎమ్మెల్యేల సహకారంతో ఎంఐఎం డివిజన్లను అభివృద్ధి చేస్తామన్నారు. గడచిన 5సంవత్సరాలలో ఎంఐఎం పార్టీ కరీంనగర్ ఉమ్మడి జిల్లాలో కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గంలో బలమైన నిర్ణయాత్మక శక్తిగా ఎదిగిందన్నారు. ఎంఐఎం పార్టీ పనితనమే ఇందుకు ఉదాహరణ అని వివరించారు. పాత బస్తిని అన్ని రంగాల్లో అభివృద్ధి చేశారు కాబట్టే, గడచిన నాలుగు దశాబ్దాలుగా నిర్విరామంగా ఎంఐఎం పార్టీ విజయం సాధిస్తూ వస్తుందన్న మాట బండి సంజయ్ గుర్తుతెగలరని చెప్పారు. దివంగత ఎంఐఎం పార్టీ మాజీ అధ్యక్షుడు సుల్తాన్ సలావుద్దీన్ ఓవైసీ ఆలోచన విధానంతో, ప్రస్తుతం తమ అధినేత, ఎంపీ బారిష్టర్ అసదుద్దీన్ ఓవైసీ కృషితో, శాసనసభాపక్ష నేత అక్బరుద్దీన్ ఓవైసీ పట్టుదలతో, పాతబస్తీలో ఎంఐఎం విద్యాభివృద్ధికి చేసినటువంటి ప్రగతితో హైదరాబాద్ పార్లమెంట్ సెగ్మెంట్లో లక్షలాదిమంది విద్యార్థులు, ఎంఐఎం విద్యాసంస్థల్లో చదివి డాక్టర్లుగా, ఇంజనీర్లుగా, లాయర్లుగా, ఐటీ సెక్టార్లలో హెచ్ఆర్లుగా రాణిస్తున్నారని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగాలను సాధించి, జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహించారని గుర్తు చేశారు. దేశంలో ప్రధాని నరేంద్ర మోడీ, హోంమంత్రి అమిత్ షా తో పాటు కరీంనగర్లో బండి సంజయ్, ఏఒక్కటైన అక్బరుద్దీన్ ఒవైసీ మాదిరిగా సొంత డబ్బులతో ఉచిత విద్యాసంస్థలను నెలకొల్పి వేలాదిమంది విద్యార్థులకు ఉచితంగా పేదలకు విద్యను ఎందుకు అందించడం లేదో, గణనీయమైన అభివృద్ధిని ఎందుకు చేయడం లేదో, తెలంగాణ ప్రజలు , కరీంనగర్ ప్రజలు తెలంగాణ బిజెపి నాయకులను ప్రశ్నించాలని కోరారు. బండి సంజయ్ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసి, ఇతరుల గురించి మాట్లాడితే మంచిదని సలహా ఇచ్చారు. ఇకనైనా మత రాజకీయాలకు స్వస్తి పలికి, కరీంనగర్ అభివృద్ధిపై దృష్టి సాధించాలని బండి సంజయ్ కి సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ డిప్యూటీ మేయర్ అబ్బాస్ సమీ, యూనుస్ నదీమ్ జగిత్యాల, అబ్దుల్ రఫీ కోరుట్ల, అక్రమ్ మెట్ పల్లి, ఇమ్రాన్ అలీ పెద్దపల్లి, మీర్ జాకీర్ అలీ రామగుండం, ముస్తఫా సిరిసిల్ల అధ్యక్షులతోపాటు, ఎంఐఎం నాయకులు బర్కత్ అలి, హఫీజ్ సయ్యద్ మొయిజుద్దీన్ ఖాద్రి యూసుఫ్, ఖమరుద్దీన్, ఆతిన, ఇబ్రహీం, కార్పొరేటర్లు అఖిల్ ఫిరోజ్, శర్ఫుద్దీన్, నాయకులు అలీబాబా, అజర్ దబీర్ తో పాటు ఎంఐఎం ఉమ్మడి జిల్లా అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు, కరీంనగర్ ఎంఐఎం డివిజన్ల అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు పాల్గొన్నారు.

## నగరంలో గార్వి షరీఫ్‌కు హాజరైన సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి...



**కరీంనగర్, నవంబర్ 03 (పిసిడబ్ల్యూ న్యూస్):** నగరంలోని బొమ్మకల్ లో గ్యార్వి షరీఫ్ కార్యక్రమానికి పురస్కరించుకొని స్థానిక యూత్ కాంగ్రెస్ నేత షాహిద్ ఖాన్ ఆహ్వానం మేరకు హాజరైన సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి పండుగలు మానవ జీవితంలో ఆధ్యాత్మికత వెలివిరుస్తుందని, సుఖ సంతోషాలను పంచుతాయని, మానవీయ సంబంధాలను మెరుగు పరుస్తాయని సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి చెప్పారు. అందరినీ ఆత్మీయంగా కరచాలనం చేసి పండుగ సంతోషాన్ని వెలిబుచ్చారు ఈ సందర్భంగా కోమటిరెడ్డి నరేందర్ రెడ్డికి ఘనంగా సన్మానం చేశారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే గండ్ర



**టేకుమట్ల,నవంబర్ 3(పిసిడబ్ల్యూ న్యూస్):** టేకుమట్ల మండలం, పంగిడిపల్లి గ్రామంలో మురహరి కృష్ణ కోమల దంపతుల పుత్రిక చి??ల??సౌ.శ్యామల చి??శ్రీకాంత్ – గార్ల వివాహ వేడుకల్లో పాల్గొని నూతన దంపతులను ఆశీర్వదించి, నూతన వస్త్రాలను బహుకరించిన భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణా రెడ్డిఈ కార్యక్రమంలో వారి వెంట టేకుమట్ల మండల బీ అర్ ఎస్ పార్టీ అధ్యక్షులు సట్ల రవి గౌడ్, ఎక్స్ ఎంపీపీ రెడ్డి మల్లారెడ్డి, ఆకునూరి తిరుపతి, మారం లింగ రెడ్డి, ఉద్దమారి మహేష్, నల్లబెల్లి రవీందర్, పెరికారి నర్సింహారావు, అన్నా రెడ్డి, కొండ్ర ఓదెలు, పెద్దంపల్లి సారయ్య, బినావేని శంకర్, సంతోష్ రెడ్డి, మహమ్మద్ అక్రమ్, మేకల రాజు, జంగాపల్లి సారయ్య,దేవేందర్ పటేల్, కుమార్ భూపాలపల్లి ప్రజాప్రతినిధులు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సందర్శకుల సందడితో ఆహ్లాదకరంగా మారిన లక్నవరం సరస్సు



**ములుగు జిల్లా, నవంబర్ 03 (పిసిడబ్ల్యూ న్యూస్):** గోవిందరావుపేట మండల కేంద్రంలోని పర్యాటక కేంద్రమైన లక్నవరంలో ఆదివారం సెలవు దినం కావడంతో సందర్శకులు పోటెత్తడం జరిగింది సందర్శకుల సందడితో లక్నవరం సరస్సు సందడిగా మారింది ఆకర్షిస్తున్న ఉయ్యాల వంతెన మరియు బోటింగ్ , వివిధ రకాల సందర్శకుల ఆకర్షణీయమైన ఆలదకరమైన లక్నవరం పర్యాటక కేంద్రం దినదినాభివృద్ధి చెందడంలో సందర్శకులు సంతోషం వ్యక్తం చేస్తూ ఇంకా అభివృద్ధి చేస్తూ తెలంగాణలో ఇంకా అతి పెద్ద పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేయాలి అని చెప్పి సందర్శకులు వాపోయారు.

## చికిత్స పొందుతూ యువకుడు మృతి



**కమాన్ పూర్,నవంబర్ 03 (పిసిడబ్ల్యూ న్యూస్):** పురుగు మందు తాగి చికిత్స పొందుతూ యువకుడు మృతి చెందిన ఘటన కమాన్ పూర్ మండలం గుండారం గ్రామంలో చోటు చేసుకుంది. గ్రామస్థుల కథనం ప్రకారం గుండారం గ్రామానికి చెందిన నంది పెద్దులు-వెంకటమ్మకు నలుగు సంతానం కలరు. మూడో సంతానమైన నంది నరేశ్(24) ట్రాక్టర్ డ్రైవర్ గా పనిచేస్తున్నాడు. ఈ క్రమంలో శనివారం రాత్రి నరేశ్ గ్రామ శివారులో పురుగు మందు తాగి సెల్ ఫోన్ ద్వారా కుటుంబసభ్యులకు సమాచారం తెలియజేశాడు. దీంతో కుటుంబ సభ్యులు సబఘటన స్థలానికి చేరుకొని అక్కడి నుండి నంది నరేష్ ను పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి చికిత్స కోసం తరకించారు. పరిస్థితి విషమించడంతో వైద్యులు కరీంనగర్ ప్రభుత్వ ఆసువత్రికి తీసుకెళ్లాలని సూచించారు. అక్కడి నుంచి కరీంనగర్లోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స అందించారు. ఆదివారం సాయంత్రం పరిస్థితి విషమించి మృతి చెందాడు. నరేశ్ మృతికి గల కారణాలు తెలియలేదు.

# విధేయతకే మానుకోట మార్కెట్ చైర్మన్ పదవి..

- చక్రం తిప్పిన అంబటి వీరభద్రం గౌడ్..!
- చైర్మన్‌గా ఇస్లావత్ సుధాకర్ నాయక్





**మహబూబాబాద్, నవంబర్ 03(పిసిడబ్లూ న్యూస్):** మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో ఉన్న వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గా ఇస్లావత్ సుధాకర్ నాయక్ ను డోర్నకల్ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ డాక్టర్ రాంచందర్ నాయక్ నియమించారు.. మొదటి నుండి ఎమ్మెల్యే కు నమ్మిన బంటు గా ఉండటం.. యువకుడు.విద్యావంతుడు కావడం వలన ఆయనకు ఆ పదవి వరించింది.. చైర్మన్ పదవి కొసం పదుల సంఖ్యలో సీనియర్ గిరిజన నేతలు పోటి పడ్డారు.. దాంతో కురవి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అంబటి వీరభద్రం గౌడ్ రంగంలోకి దిగి తన రాజకీయ చతురతతో ఇస్లావత్ సుధాకర్ నాయక్ వైపే ఎమ్మెల్యే డాక్టర్ రాంచందర్ నాయక్ మెగ్గు చూపే విధంగా వ్యూహాత్మకంగా వ్యవహరించి సుధాకర్ కు చైర్మన్ పదవి వరించేలా చక్రం తిప్పి అంబటి విజయం సాధించారు.దాంతో యువకుడు మద్యతరగతి కుటుంబానికి చెందిన సుధాకర్ నాయక్ కు చైర్మన్ పదవి ఇవ్వడంతో పలువురు కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు సంబరాలు చేసుకుంటుండగా సీనియర్ గిరిజన నేతలు మాత్రం ఎమ్మెల్యే డాక్టర్ రాంచందర్ నాయక్ పై కొంచెం గుర్రుగా ఉన్నారు.

# రసమయి నోరు అదుపులో పెట్టుకో....

- కాంగ్రెస్ పార్టి జిల్లా అధికార ప్రతినిధి ముల్కల మల్లేశం



**కరీంనగర్ జిల్లా ప్రతినిధి, నవంబర్ 03(పీసీడబ్ల్యూ న్యూస్):** మానకొండూర్ నియోజవర్గ మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ తన ఉనికిని కాపుడుకోవడానీకె డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ పై నిరాధార వాఖ్యలు చేస్తున్నారని, ఆయన బేషరతుగా క్షమాపణలు చెప్పాలనీ కాంగ్రెస్ పార్టి జిల్లా అధికార ప్రతినిధి ముల్కల మల్లేశం డిమాండ్ చేశారు. గన్నేరువరం మండలంలోని గుండ్లపల్లి లో విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. గత పది సంవత్సరాలుగా అధికారంలో ఉండి అనేక అవినీతి, అక్రమాలకు పాల్పడి కొట్ల రూపాయల ఆస్తులను కూడగట్టుకున్న ఆయన్ని ప్రజలు ఓడగొట్టడంతో మతి భ్రమించి ,మచ్చ లేని మా నాయకుడి పై అవాక్కులు, చవాక్కులు పాల్పడటం అయన అవివెకనికి నిదర్శనం ఆని దుయ్యబట్టారు.ఇకనైనా బుద్ది తెచ్చుకొని,కవ్వంపల్లి సత్యనారాయణ కి క్షమాపణ చెప్పాలని,లేని పక్షంలో తీవ్ర పరిణామాలు ఉంటాయని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు వంగల సత్యనారయణ రెడ్డి, ఎర్రల రాజయ్య,బొల్లి శంకరయ్య,చాడ సతీశ్ రెడ్డి,కాల్వ పెద్ద కొమురయ్య, హన్మండ్ల శ్రీనివాస్ రెడ్డి,కల్లూరి రాము,రెవోజు కృష్ణమాచారి, బొల్లి నారయణ న్యాలపట్ల కనుకయ్య,రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం రైతు గోస.. కొనుగోళ్లలో నిర్లక్ష్యం.. అన్నదాతకు శాపం..

- తూతూ మంత్రంగా కొనుగోలు కేంద్రాలు ప్రారంభం
- 24 గంటల్లో ధాన్యం కొనుగోలు చేపట్టాలి
- లేనియెడల రైతుల పక్షాన పోరాటం చేస్తాం
- బోనస్ అంటిరి.. బోగస్ మాటలేనా..?
- చొప్పదండి మాజీ శాసన సభ్యులు సుంకె రవిశంకర్



**గంగాధర, నవంబర్ 3 (పిసిడబ్ల్యూ న్యూస్):** చొప్పదండి నియోజకవర్గంలోని గ్రామలలో ఫాక్స్ సెంటర్ లలో ధాన్యం కొనుగోలు కేంద్రాలకు తెచ్చిన వరి ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలని మాజీ శాసన సభ్యులు సుంకె రవిశంకర్ ప్రభుత్వాన్ని కోరారు.గంగాధర మండలం కురిక్యాల ధాన్యం కొనుగోలు ఫాక్స్ సెంటర్ సందర్శించారు.అనంతరం స్థానిక బిఆర్ఎస్ నాయకులతో కలసి పాత్రికేయ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ చొప్పదండి నియోజకవర్గంలోని గ్రామాలలో వరి ధాన్యాన్ని మార్కెట్లోకి తీసుకొచ్చారని అన్నారు. మార్కెట్లలల్లో సరైన సౌకర్యాలు లేకపోవడం, వరి ధాన్యాన్ని నిలువ చేసుకోవడానికి పరదా లు లేకా రైతులు ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన చెందారు.ధాన్యం కొనుగోలు వెను వెంటనే చెయ్యకపోవడంతో వర్షాలు పడి ధాన్యం తడిసి మోలకెత్తడంతో రైతులు ఆ ధాన్యాన్ని అమ్మడం కోసం అనేక ఇబ్బందులు పడి తక్కువ ధరకు దళారులకు అమ్ముకుంటున్నారని అన్నారు.ఇప్పటికైనా ప్రభుత్వం వెంటనే స్పందించి, ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో తక్షణమే ధాన్యాన్ని ఎలాంటి షరతులు లేకుండా కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావడానికి తమ ఎన్నికల వాగ్దానాలలో వరి ధాన్యానికి రూ.500 బోనస్ ఇస్తామని చెప్పి నేడు మాట మార్చి సన్నాలకు మాత్రమే బోనస్ ఇస్తామని చెప్పడం సరైనది కాదని దీని పూర్తిగా విరమించుకోవాలని, రైతులు పండించిన అన్ని రకాల వరి ధాన్యానికి బోనస్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. కొనుగోలు చేసే సందర్భంలో రైతులకు వివిధ రకాల కారణాలు చూపి కోత విధించకుండ చూడాలని, ప్రభుత్వం నిర్ణయించిన ధరను ఇస్తూ క్వింటాలు ధాన్యాన్నికి ఏమాత్రం తరుగు తీసేయకుండా కొనుగోలు చేసే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు.ఇప్పటి వరకు నియోజకవర్గంలో ఏ రైస్ మిల్లుకు కూడా ధాన్యం కొనుగోలు అలాట్మెంట్ ఇవ్వలేదని కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు పేర్కొంటున్నారని,రైస్ మిల్లులకు అలాట్మెంట్ ఇస్తే తప్ప కాంటాలు కావని, కాంటాలు అయిన ధాన్యం రైస్ మిల్లులకు పంప డం జరుగుతుందని పేర్కొంటున్నారు.ఇప్పటికైనాజిల్లాకలెక్టర్,వ్యవసాయ ఉన్నతాధికారులు స్పందించి రైస్ మిల్లులకు అలాట్మెంట్ కేటాయించి కేంద్రాల్లోని ధాన్యాన్ని తరలించాలని ఆయన కోరారు.

